## ఓట్లు మావి సీట్లు మీవా

3




# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం। 12। అక్టోబరు। 2025 పేజీలు 3


# సైబర్ నేరాలపై తొలి పీడీ యాక్ట్ కేసు

3



# దొంగ నోట్ల ముఠా గుట్టు రట్టు

2



# అంతరాష్ట్ర దొంగ నోట్ల ముఠా గుట్టు రట్టు

**– 12 మంది సభ్యుల ముఠాలో**
**8 మంది అరెస్ట్, రిమాండ్**
**రెండు నకిలీ రూ. 500 నోట్లు పట్టించాయి**
**– జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర**




కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 11. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి పోలీసులు అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యులను పట్టుకొని 8 మందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తేదీ 24-09-2025 నా ఉదయం 11 గం.లకు కామారెడ్డి సిరిసిల్ల రోడ్లో గల వైన్స్ లో కషియర్ గా విధులు నిర్వహిస్తున్న మేకల అఖిల్ కామారెడ్డి పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ద్వారా తేదీ 23-09-2025 రోజు తాను వైన్స్ లో ఉండగా కౌంటర్ మీద ఉన్న చందు వద్దకు ఒక వ్యక్తి వచ్చి రెండు 500 రూపాయాల నోట్లు ఇచ్చి ఐకానిక్ విస్కీ ఫుల్ బాటిల్ కొనుగోలు చేసి అతనికి రావలసిన చిల్లర డబ్బులు తీసుకొని వెళ్ళిపోయాడు. అనుమానం వచ్చి అట్టి 500 రూపాయలు నోట్లను పరిశీలించి మేఖల అఖిల్ తో కలిసి నోట్లు ఇచ్చిన వ్యక్తి వద్దకు వెళ్ళి ఈ నోట్లు ఎక్కడివి అని అడగగా అతని పేరు సిద్ధ గౌడ్ అని తెలిపి నాకు ఇవి తన సాలరీ డబ్బులు అని చెప్పి అక్కడి నుంచి వెళ్ళిపోయినాడు. ఈ నోట్లు మందంగా ఉండి, కలర్ ఎక్కువగా ఉన్నవని దొంగ నోట్లుగా అగుపిస్తున్నవని కామారెడ్డి పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు చేసినాడు. ఇట్టి విషయం లో సి ఆర్ నెంబర్. 551/2025 యు ఎస్ 179,318(4) బి ఎన్ ఎస్ ఆఫ్ పిఎస్ కామారెడ్డి నందు ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగిందన్నారు. కామారెడ్డి ఏ ఎస్ పి బి. చైతన్య రెడ్డి పర్యవేక్షణలో సిసిఎస్ ఇన్స్పెక్టర్, కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ ల సారధ్యం లో ఎనిమిది బృందాలుగా ప్రత్యేక టీం లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కేసు దర్యాప్తు లో భాగంగా తేదీ:28.09.2025 నా రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన సిద్ధా గౌడ్ ని పట్టుకొని విచారణ చేయగా తెలిసినది ఏమనగా అతను డబ్బులు సులభంగా సంపాదించాలని ఆన్లైన్ లో (ఫేస్బుక్) చూస్తుండగా ఫేస్బుక్లో ఫేక్ కరెన్సీ గ్రూపులు చూసి అందులో ఉన్నటువంటి ఫోన్ నెంబర్లకు కాంటాక్ట్ అవ్వగా అప్పుడు వెస్ట్ బెంగాల్ కు చెందిన సౌరవ్ డే అనే వ్యక్తి కాంటాక్ట్ అవగా, అతను ఫేస్బుక్ లో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి సిద్దగౌడ్ కు కాంటాక్ట్ అయినాడని అప్పుడు ఫేక్ నోట్లు కావాలా అని అడుగగా సిద్దగౌడ్ కావాలి అని చెప్పి రూపాయలు ఐదువేలకు గాను పదివేల నకిలీ నోట్లు పంపుతానని ఒప్పందం కుదుర్చుకొని తేదీ: 18.09.2025 నాడు కొరియర్ ద్వారా ఇతనికి 18 నకిలీ నోట్లు పంపినాడని అట్టి నోట నుంచి రెండు నోట్లు తీసుకొని వచ్చి శ్లోక వైన్స్ కామారెడ్డి లో మద్యం కొనుగోలు చేసినాడని తెలిపాడు. అనంతరం కామారెడ్డి ఇన్స్పెక్టర్ సిసిఎస్ ఇన్స్పెక్టర్ ల బృందం సౌరవ్ డే ను పట్టుకోవడానికి వెస్ట్ బెంగాల్ వెల్లి అక్కడ సౌరబ్ డే ను తేదీ: 27.09.2025 పట్టుకొని విచారించగా అట్టి వ్యక్తి హరి నారాయణ భగత్ అనే వ్యక్తితో కలిసి ఇట్టి ఫేక్ నోట్లను బీహార్ కు చెందిన రషీద్ అనే వ్యక్తి ద్వారా కొరియర్ ద్వారా తెప్పించుకొని అందరూ కస్టమర్లకు సప్లై చేస్తున్నట్టు తెలిపినాడు. సౌరవ్ డే ను, హరి నారాయణ భగత్ ఇద్దరినీ అదుపులోకి తీసుకొని కామారెడ్డి కోర్టు నందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. అనంతరం బీహార్ కు చెందిన రషీద్ ను పట్టుకోవడానికి సిసిఎస్ ఇన్స్పెక్టర్, ఎస్సై రాజు లు తమ బృందం తో బీహార్ కు వెళ్ళి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి బీహార్ నందు రషీద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా తెలిసినది, అతను ఎం ఎస్ సి కెమిస్ట్రీ చదువుకున్నాను అని తనకు కలర్, కెమికల్ మిక్సింగ్ వాటి మీద మంచి అవగాహన ఉండడంతో ఫేక్ కరెన్సీ నోట్లు తయారుచేసి డబ్బులు అక్రమంగా సంపాదించాలనే ఉద్దేశంతో 1) చతిస్గఢ్ కు చెందిన నందు లాల్ జంగ్ డే (చతిస్గడ్), 2) చతిస్గఢ్ కు చెందిన చట్టరామ్(ఛత్తీస్గఢ్), 3) వెస్ట్ బెంగాల్ కు చెందిన సౌరవ్ డే (వెస్ట్ బెంగాల్), 4) వెస్ట్ బెంగాల్ కు చెందిన హరి నారాయణ భగత్ (వెస్ట్ బెంగాల్) 5) వెస్ట్ బెంగాల్ కు చెందిన పండిత్ ( శరతక్ జా ) (వెస్ట్ బెంగాల్), 6) యూపీ కి చెందిన కరెన్సీ కాట్ని ( లఖన్ కుమార్ దుబే ), (యూపీ), 7) యూపీకి చెందిన దివాకర్ చౌదరి ( బ్రిజేష్ కుమార్) (యూపీ), 8)( యూపీ) సత్య దేవ్ యాదవ్ (యూపీ), 9) మహారాష్ట్ర కు చెందిన శివ శర్మ ( ప్రమోద్ కాత్రే ) లు అందరు ఒక గ్రూపుగా ఏర్పడి ఫేక్ కరెన్సీనీ తయారుచేయాలని పథకం వేసుకొని వారు అనుకున్న విదముగానే నందులాల్ జంగ్ డే, చత్రం ముగ్గురం కలిసి బిక్రమ్ గంజిలోని వివిధ షాపులలో నకిలీ నోట్లు తయారు చేయడానికి కావాలసినటువంటి కంప్యూటర్, ఇతర సామాన్లు కలర్స్, ఇంకు ప్రింటర్స్, కట్టర్స్, లామినేటర్స్, టోనర్స్, కలర్ ప్రింటర్ ఇంకా అందుకు సంబంధించిన పేపర్ లను ఇంకా ఇతర సామగ్రి లను కొనుగోలు చేసి 500, 200, 100, 50, మరియు 20 రూపాయల నకిలీ నోట్లను 1:2 రేషియో ద్వారా తీసుకొని, ఫేస్బుక్ ద్వారా పరిచయం అయిన కస్టమర్ ల నుండి వివిద నెంబర్ ల యొక్క స్కానర్ లకు డబ్బులు పంపించుకొని వారికి 1:2 రేషియోలో ఫేక్ నోట్లను కొరియర్ ద్వారా పంపిస్తుంటారు. ఇప్పటివరకు వీరి కస్టమర్ లు గా నమోదు కాబడి ఫేక్ నోట్లను పంపిన వివరములు , సచి ఢిల్లీ పార్టీ హర్యానా(పానిపట్), అరవింద్ కుమార్ అమరోహ పార్టీ ఉత్తరప్రదేశ్, చంద్ర ప్రకాష్ స్వామి జైపూర్ రాజస్తాన్ పార్టీ, దుర్గాపూర్ వెస్ట్ బెంగాల్ పార్టీ, విక్కీ పార్టీ కలకత్తా , సర్కస్ కలకత్తా పార్టీ, జంషెడ్పూర్ర□ం జడ్ పార్టీ కి చెందిన ఆకాష్ టాటా , కిదిర్ పూర్ కలకత్తా వెస్ట్ బెంగాల్, బరబజార్ కలకత్తా పార్టీ రాజేంద్ర చౌరాసియా ( పప్పుపల్ ) ఉత్తరప్రదేశ్ పార్టీ , ముకేష్ మెదనీపూర్ వెస్ట్ బెంగాల్, రాంగోపాల్ వర్మ వెస్ట్ బెంగాల్ పార్టీ, కలకత్తా నవదీప్ పార్టీ , సూరత్ పార్టీ గుజరాత్, పాట్నా పార్టీ బీహార్, హజారీబాగ్ , పార్టీ జార□ండ్ దిల్సేడ్ పార్టీ మహారాష్ట్ర, ప్రదీప్ పార్టీ వెస్ట్ బెంగాల్, సోనూ కుమార్ బొకారో పార్టీ జార□ండ్, అమిత్ గొడ్డా పార్టీ, ప్రీతం మొండల్ గొరియా కలకత్తా పార్టీ, దీపక్ కలకత్తా పార్టీ , అయాన్ చక్రవర్తి రాహుల్ లేక్ మోర్ కలకత్తా పార్టీ పై వారితో పాటు ముద్రించిన నకిలీ కరెన్సీ ని భారత దేశంలోని వివిద రాష్ట్రాలకు కూడా పంపించినారు. నేరస్తులు మన దేశ ఆర్థిక వ్యవస్తను దెబ్బతీయాలని, అమాయక ప్రజలను మోసాగించి వారు అధిక డబ్బులు సంపాదించాలనే దురుద్దేశం తో ఇట్టి నేరానికి పాల్పడినారు.



**వివరములు:**

ఇబ్నుల్ రషీద్, తండ్రి, ఫత్తా ఖాన్ (బీహార్), నందు లాల్ జంగ్ డే (చత్తీస్గడ్),
చట్టరామ్(చతిస్గడ్) సౌరవ్ డే (వెస్ట్ బెంగాల్),
హరి నారాయణ భగత్ (వెస్ట్ బెంగాల్),
పండిత (వెస్ట్ బెంగాల్),కరెన్సీ కాట్ని లఖన్ కుమార్ దుబే, (యూపీ) దివాకర్ చౌదరి బ్రిజేష్ కుమార్ (యూపీ), సత్య దేవ్ యాదవ్ (యూపీ), శివ శర్మ ప్రమోద్ కాత్రే (ఎంహెచ్) సిద్ద గౌడ్ కృతిక రాజ్
నేరస్తులలో శనివారం క్రమ.సం 1,7,8,9 ను రిమాండ్ కు పంపబడును. తేదీ:03.10.2025 నాడు 4,5,11,12 లను అరెస్ట్ చేసి రిమండ్ కు పంపడం జరిగింది. 2,3,6 10 లను త్వరలో పట్టుకొని రిమాండ్ కు పంపబడును. నకిలీ కరెన్సీ ని ముద్రించి వాటిని వివిద వ్యక్తులకు పంపి సంపాదించిన డబ్బులను వారి విలసాలకు ఉపయోగిస్తున్నారు. ఈ విదముగా సంపాదించిన డబ్బులతో దివాకర్ చౌదరి ( బ్రిజేష్ కుమార్) (యూపీ) అనే నిందితుడు 4,40,000 రు. పెట్టి బ్రిజా కార్ ను కొనుగోలు చేయడం జరిగింది. ప్రజలందరూ ఇట్టి నకిలీ కరెన్సీ పట్ల జాగ్రత్తగా ఉంటూ మీకు ఎవరైనా నకిలీ కరెన్సీ ఇస్తామని ఆశ చూపిన, లేదా నకిలీ కరెన్సీ చలామణి అవుతుందని సమాచారం తెలిసిన లేదా సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ ద్వారా ఎర వేస్తున్న ఇలాంటి నేర పూరిత వ్యవహారాల జోలికి పోకుండా పోలీసు శాఖ వారికి తెలియజేయవలేను. వెంటనే తగు చర్యలు తీసుకొని మన దేశ ఆర్థిక వ్యవస్త పై జరిగే ఈ ఆర్థిక నేరాలను అరికడుదాం. దర్యాప్తులో భాగంగా నిందితులను పట్టుకోవడము లో చాకచక్యంగా, సమయస్ఫూర్తి తొ వ్యవహరించి నిందితున్ని పట్టుకున్న సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కామారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ నరహరి, సంతోష్ సదాశివ నగర్ సీఐ , ఎస్సై లు జి.రాజు డి.ఎస్. బి కామారెడ్డి, రాజశేకర్ రామారెడ్డి, అనిల్ మాచారెడ్డి, సి సి ఎస్ స్మాల్ లు సిబ్బంది నర్సింగ్ రావు, రంగా రావు, శ్రీనివాస్ ఐటీ సెల్ , మహేందర్ రెడ్డి, రాజావీర్, కిషన్, గణపతి, సంపత్, మైసయ్య, జె.రవి, శ్రీనివాస్, శ్రవణ కుమార్, చేతన్, రాజేంద్ర కుమార్, జి.లక్ష్మీకాంత్, విశ్వనాథ్, మధు, లింగం, ఇర్ఫాన్ లను అభినందించడం జరిగిందన్నారు. సకాలములో టికెట్ రిసర్వేషన్ అంధించిన భారతీయ రైల్వే అధికారులకు అదేవిధంగా వివిధ రాష్ట్రాలలోని జిల్లాలలో నేరస్తులను పట్టుకోవడములో మన జిల్లా పోలీసు బలగాలకు భద్రత, సహకరం అంధించిన జిల్లా ఎస్పీలు వారి సిబ్బందికి ఈ ఆపరేషన్ విజయవంతం కావడానికి తోడ్పడినందుకు కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు.

# సైబర్ నేరాలపై తొలి పీడీ యాక్ట్ కేసు

**చట్ట వ్యతిరేకాలకు పాల్పడుతున్న ఎవరైనా పద్ధతి మార్చుకోవాలి**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

**పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య**

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 11 (ప్రజా జ్యోతి
తరచు శాంతి భద్రతలకు వివాదం కలిగిస్తూ దొంగతనాలకు పాల్పడుతూ ప్రజలలో భయాందోళనలు కలిగించే వారిపై సాధారణంగా చట్ట ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది. మరోసారి అటువంటి మీరు ప్రవృత్తికి పాల్పడకుండా కేసులు వేసి కోర్టుల ద్వారా శిక్షించడం జరుగుతుంది. అయినప్పటికీ కొంతమంది తమ వృత్తిని మార్చుకోకుండా తిరిగి అదే తరహా నేరాలకు పాల్పడుతూ సమాజానికి ఒక చీడపురుగుల్లా మారతారు. ఇటువంటి నేరస్తులు బయట ఉంటే సమాజాన్నికి నష్టం జరుగుతుంది. అందుకే వీరిని కొంతకాలం పాటు బయటకు రాకుండా నిరోధించడానికి "ప్రివెంటివ్ డి టెన్షన్ చట్టాన్ని" ఉపయోగించడం జరుగుతుంది. ఈ చట్టం కింద గత తరుచు నేరాలకు పాల్పడేవారిని నిర్ణీత సంఖ్యలో నేరాలు చూసి సమాజానికి ప్రమాదకరంగా మారిను పరిణమించిన వారిపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారి రిపోర్ట్ మేరకు పోలీస్ కమిషనర్ ప్రివెంటివ్ డిటెన్షన్ ఉత్తర్వులను జారీ చేస్తారు. నిజాంబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కొంతమంది నిరుద్యోగ యువకులు కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగులు ఇప్పిస్తామని. నమ్మబలికి లావోస్, థాయిలాండ్ దేశాలకు పంపించేవాడు అక్కడికి వెళ్లిన తర్వాత వారి పాస్పోర్టు స్వాధీనం చేసుకుని చట్ట విరుద్ధమైన సైబర్ మోసాలకు బలవంతంగా పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కేసులు ప్రధాన నిందితుడైన కోలనాటి నాగ శివ (36) వెంకటేశ్వర కాలనీ సుచిత్ర జీడిమెట్ల హైదరాబాద్ ఇతనిపై పలువురు బాధితుల నుంచి ఫిర్యాదు లాగా నాలుగు కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ గ్యాంగ్ అంతర్జాతీయ స్థాయిలో కార్యకలాపాలు. నిర్వహిస్తుందని ప్రధాన సూత్రధారుడైన కోలనాటి నాగ శివ పై 13 9 2025 నాడు పీడీ యాక్ట్ 1986 తెలంగాణ (ప్రివెన్షన్ డి టెన్షన్) ను ఉపయోగించి ఇతనిని చంచల్ గూడా జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు. కాబట్టి సమాజంలో మట్కా గుట్కా గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఎవరైనా తమ పద్ధతులను



మార్చుకోవాలని సిపి పి సాయి చైతన్య తెలిపారు. ఎవరైనా కూడా చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే వారి సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

### ఎస్సై బొజ్జ మహేష్



ఎల్లారెడ్డి అక్టోబర్- 11 (ప్రజా జ్యోతి)
నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి ముస్లిం వెల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదర్సలో ముస్లిం సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రిచ వచ్చన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని అన్ని మసీదు వద్ద, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ముస్లిం మాత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్మికుల నూతన కార్యవర్గం ఏర్పాటు

ఎల్లారెడ్డి అక్టోబర్ -11(ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డి మున్సిపాలిటీ కార్మికుల నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సీఐటీ యు రాష్ట్ర కార్యదర్శి రాజనర్స్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహబూబ్ ల అన్నారు. అధ్యక్షులుగా వెంకటేష్, ప్రధానకార్యదర్శిగా ప్రదీప్, కోశాధికారిగా సాయిలు, ఉపాధ్యక్షులుగా వేణుగోపాల్, సాయిలు, బాలరాజ్, ప్రశాంత్, సహాయ ప్రధానకార్యదర్శిగా నరేష్, మిజేందర్, సాయిబాబు, సహాయ కోశాధికారిగా రాజు, ఆర్గనైజేషన్ సభ్యులుగా మల్లేష్, సద్దాం, మహేందర్, కమిటీ సభ్యులుగా లక్ష్మి, కృష్ణ, విజయ్, సాయిలు, సలహాదారులగా చిన్న మల్లేష్,సాయవ్వ, రాము, కిషన్, సలీమ్, పోచవ్వలను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

## ఓట్లు మావి సీట్లు మీవా



**బిసి 42% రిజర్వేషన్ కొరకై రాస్తారోకో...**

**హైకోర్టు లాయర్ వెంకటరెడ్డి దిష్టిబొమ్మ దహనం...**

బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 11 బీబీపేట మండల కేంద్రంలో చౌరస్తా వద్ద మండలంలోని బీసీలందరూ కలిసి బీసీలకు కేటాయించిన 42% రిజర్వేషన్ కొనసాగించాలని ఓట్లు మావి సీట్లు మీవా అనే నినాదంతో ధర్నా మరియు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బీబీపేట్ మండల్ బిసి ఐక్య కార్యాచరణ కన్వీనర్ దేవునిపల్లి దేవరాజ్ మాట్లాడుతూ మొన్న హైకోర్టులో వేసిన జీవో 9 కి వ్యతిరేకంగా 9% ఉన్న అగ్ర వర్ణాలు బీసీలను రాజకీయంగా అభివృద్ధి చెందకుండా చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్‌పై గవర్నర్ సంతకం చేయాలి అని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కులగణన పూర్తి చేసిన అనంతరం రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేసి, అసెంబ్లీ, మండలిలో బిల్లు ఆమోదించిన తర్వాత అన్ని పార్టీల మద్దతుతో గవర్నర్ వద్దకు పంపిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై గవర్నర్ వెంటనే సంతకం చేయాలని గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఆర్డినెన్స్‌పై త్వరితగతిన సంతకం చేయడం ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీలకు అడ్డువచే అగ్ర వర్గాలకు ఖబర్దార్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ ఇలానే అగ్రవర్ణాలు కానీ హైకోర్టు తీర్పు గాని బీసీలకు వ్యతిరేకంగా వస్తే ఎంతకైనా తెగిస్తామని డిమాండ్ చేశారు. అనంతరం హైకోర్టులో బీసీలకు వ్యతిరేకంగా పిటిషన్ వేసిన హైకోర్టు లాయర్ మాధవరెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల బిసి కార్యాచరణ కన్వీనర్ దేవునిపల్లి దేవరాజు, మాజీ ఎంపిటిసి దుంప భూమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్, యెంబరి గంగాధర్, బాయికాడి బాలయ్య, ఆది రాజయ్య, ఏంబరి వెంకటేశం, కుర్ల వెంకటేశం పెనుగండ్ల రవి మరియు పుర ప్రముఖులు మరియు వివిధ కుల సంఘాల అధ్యక్షులు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.